ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

బుధవారం 19-11-2025 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :169 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

## నాడు చైనాకు అడ్డంగా 118 మేరు పర్వతాలు..

- చైనా చేసిన వెన్నుపోటు యుద్ధంలో మరణించిన భారతీయ సైనికుల కోసం ఆమె గుండెలోతుల్లో నుంచి పాడిన పాట అది.
- వాస్తవానికి ఆ సమయానికి యుద్ధంలో ఏ సైనికుల కోసం ఆమె పాడిందో.. వారిలోని కొందరి వీరగాథలు బాహ్య ప్రపంచానికి తెలియకుండానే 16,000 అడుగుల ఎత్తున మంచు కింద సమాధి అయి మౌనంగా ఉన్నాయి.



అది 1963 జనవరి 27.. దిల్లీలోని నేషనల్ స్టేడియంలో 'ఏ మేరీ వతన్‌కే లోగో' అంటూ లతా మంగేష్కర్ ఆర్ద్రత నిండిన స్వరంతో.. పాడిన పాట విని అక్కడ ఉన్న ప్రతీఒక్కరి కళ్లూ చెమర్చాయి. యుద్ధం ముగిసిన తర్వాత 1963లో లద్దాఖ్‌లోని స్థానిక గొర్రెల కాపరి రజాంగ్ లా వద్ద యుద్ధ క్షేత్రానికి వెళ్లాడు. అక్కడి దృశ్యాలు చూసి అతడి రోమాలు నిక్కబొడుచుకొన్నాయి. మంచులో కూరుకుపోయిన దాదాపు 100 మందికి పైగా భారత జవాన్ల మృతదేహాలు.. వారి చేతుల్లో తుపాకులు, కత్తులు.

-పేజి 2లో ▶

## హిడ్మా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా డెడ్‌లైన్..!

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా మృతిచెందాడు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా విధించిన డెడ్‌లైన్ కంటే ముందే హిడ్మా ను ఎన్‌కౌంటర్ చేశారు. నవంబరు 30లోపు హిడ్మా ఆటకట్టించాలని భద్రతా బలగాలను అమిత్‌షా ఆదేశించినట్లు సమాచారం.

-పేజి 2లో ▶



## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం పేరు మార్చి చేపడుతోంది:



దిల్లీ: పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం పేరు మార్చి చేపడుతోందని, ఆ ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకించామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రితో భేటీ అనంతరం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు.

2లో

## పత్తి కొనుగోలు సమస్యలపై కేంద్రం సానుకూలం

- రంగు మారిన, తేమ పత్తిని కొనాలని అభ్యర్థన
- కేంద్ర టెక్స్టైల్ మంత్రి సానుకూల స్పందన
- ఎల్1, ఎల్2, ఎల్3 మిల్లులు ఒకేసారి ప్రారంభించాలని విజ్ఞప్తి
- కొనుగోలు కేంద్రాలు ప్రారంభం: మంత్రి
- వ్యవసాయ సహాయకులు స్లాట్ బుకింగ్‌కు సహకరించాలి



2 లో

# హిడ్మా మృతి, 28 మంది అరెస్టు







**అమరావతి ప్రతినిధి, నవంబర్ 18 (సదా మీకోసం) :** అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడుమిల్లి అడవుల్లో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత హిడ్మా మృతి చెందారు. లోతట్టు అటవీ ప్రాంతాల్లో మావోయిస్ట్ నేతలు షెల్టర్ తీసుకున్నారనే విశ్వసనీయ సమాచారంతో, భద్రతా బలగాలు పెద్ద ఎత్తున చేరుకుని కాల్పులు జరిపాయి. ఎక్స్ చేంజ్ ఆఫ్ ఫైర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారని సమాచారం.

డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, ఉదయం 6 గంటల నుంచి 7 గంటల సమయంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారని, వారిలో మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఉన్నారని స్పష్టం చేశారు.

**కీలక విషయాలు వెల్లడి**

మారేడుమిల్లి అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌పై ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ మహేష్ చంద్రా లడ్డా వివరాలు వెల్లడిస్తూ, తెల్లవారుజామున 5 నుంచి 6 గంటల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని తెలిపారు. మృతుల్లో మావోయిస్టుల కీలక నేత హిడ్మా, అతని సతీమణి, మరొక నలుగురు మావోయిస్టులు ఉన్నారని తెలిపారు. మరో ఐదుగురు మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించుకున్నారని చెప్పారు. మృతి చెందిన మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారని గుర్తించామని, మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**విజయవాడలో 28 మంది అరెస్టు**

మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ, విజయవాడ నగర శివారు కానూరు కొత్త ఆటోనగర్‌లో మావోయిస్టుల కలకలం రేగింది. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చి ఆటోనగర్‌లో ఒక భవనాన్ని మావోయిస్టులు షెల్టర్ జోన్‌గా మార్చుకున్నట్లు సమాచారంతో గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బృందాలు, జిల్లా పోలీసుల తనిఖీలు కొనసాగాయి. కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో మొత్తం 28 మంది మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 21 మంది మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నట్టు సమాచారం.

-పేజి 2లో ▶

**అల్లూరి జిల్లా అడవుల్లో ఎదురుకాల్పులు**
**మృతుల్లో అగ్రనేత హిడ్మా, సతీమణి**
**మరో ఐదుగురు మావోయిస్టుల పలాయనం**
**విజయవాడ ఆటోనగర్‌లో కీలక తనిఖీలు**
**21 మంది మహిళలు, ఆరుగురు పురుషులు సహా అరెస్టు**
**కేంద్ర కమిటీ కమాండర్ జ్యోతి చిక్కారు**
**మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ డైరీ ఆధారంగా ఆపరేషన్**
**ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ కు చెందిన మావోయిస్టులుగా గుర్తింపు**

## ధాన్యం నగదు 24 గంటల్లోనే జమ

- కొనుగోళ్లలో 30% పెరుగుదల, రూ. 560 కోట్లు చెల్లింపు
- దేశంలో తొలిసారి 24 గంటల్లో నగదు బదిలీ
- వాట్సాప్ ద్వారా అమ్మకపు షెడ్యూల్
- ఈ సీజన్‌లో 51 లక్షల టన్నుల లక్ష్యం
- తుఫాన్ ముందస్తు చర్యగా టార్పాలిన్లు



2 లో

## రాహుల్ సిప్లిగంజ్ వివాహం.. సీఎం రేవంత్‌ను ఆహ్వానించిన సింగర్

హైదరాబాద్: గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ అతి త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నాడు. కాబోయే భార్య హరిణ్యతో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం సాయంత్రం మీట్ అయ్యారు.



తమ వివాహానికి ఆహ్వానిస్తూ పెళ్లి శుభలేఖను అందించారు. రాహుల్-హరిణ్యల వివాహం ఈ నెల 27న జరగనుంది. వీరిద్దరికీ ఆగస్టులో నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే. తెదేపా నేత, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోదరుడి కుమార్తె హరిణ్యా రెడ్డి .ఓల్డ్ సిటీ నుంచి 'ఆస్కార్' వరకూ వెళ్లిన కుర్రాడంటూ రాహుల్‌ను 'గద్దర్' అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ కొనియాడిన విషయం తెలిసిందే.

## పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి

- ఢిల్లీకి వెళ్లి పత్తి సమస్యలు ప్రధానికి తెలిపాలి
- లేదంటే సిఎం ఇంటిముందే పత్తిపోసి ధర్నా చేస్తా
- వరంగల్ ఎనుమాముల మార్కెట్ సందర్శించిన హరీష్ రావు



2లో

## తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం

తిరుమల: తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం చేశారు. పరకామణి చోరీ ఘటనపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లోక్ అదాలత్‌లో రాజీ వెనుక కుట్రదారులను తేల్చేలా విచారణ జరపాలని తీర్మానం చేశారు. గతంలో నమోదైన కేసు పరిధి పరిమితంగా ఉండటంతోపాటు, ఇటీవల కాలంలోనూ మరికొన్ని చోరీ ఘటనల దృష్ట్యా మరో కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తిరుమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తీర్మానించారు.



2 లో

## పదేళ్ల క్రితం నిర్వహించిన గ్రూప్-2 ఫలితాలు రద్దు.. తెలంగాణ హైకోర్టు ఆద్దేశం



హైదరాబాద్: పదేళ్ల క్రితం నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఎంపిక జాబితాను తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. 2015- 16లో నిర్వహించిన గ్రూప్-2లో ఎంపికైన వారి జాబితాను రద్దు చేస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. హైకోర్టు ఆదేశాలను టీజీపీఎస్సీ ఉల్లంఘించిందని, పరిధిదాటి వ్యవహరించిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పునర్ మూల్యాంకనం చేసి అర్హుల జాబితా నిర్ణయించాలని, ఈ ప్రక్రియ 8 వారాల్లో ముగించాలని హైకోర్టు ఆదేశించింది.వైట్నర్, దిద్దుబాటు ఉన్న జవాబుపత్రాల మూల్యాంకనంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ట్యాంపరింగ్ జరిగినట్లు తెలిసినా.. మూల్యాంకనం చేయడం చట్టవిరుద్ధమని కోర్టు పేర్కొంది. సాంకేతిక కమిటీ సూచన ప్రకారం పునర్‌మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 2015లో టీజీపీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్ జారీ చేసింది. 2016 నవంబర్‌లో రాతపరీక్షలు నిర్వహించింది. 2019లో గ్రూప్-2 నియామకాలు చేపట్టింది. దీనిపై పలువురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక తీర్పు వెలువరించారు.

## నందిగామ వద్ద లారీని ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు



2లో

# సంపాదకీయం

## ఎర్రకోట ఘటన దేశానికి ఓ హెచ్చరిక

ఈ నెల 10న ఢిల్లీలోని ఎర్రకోట ప్రాంతంలో జరిగిన భయంకరమైన పేలుడుతో మన దేశం సహా, ఉగ్రవాదుల చర్యలతో సతమతమవుతున్న అన్ని దేశాలూ ఉలిక్కిపడ్డాయి. కొందరి పాశవిక ఆలోచనలతో కూడిన ప్రవర్తన వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతాయి. ఈ ఘటనపై ప్రభుత్వం సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేయించి, దీన్ని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ)కు అప్పగించింది. పేలుడు ఘటనకు కారణమైన కారు ఉమర్%-%ఉన్%-%నబీ అనే డాక్టర్‌దని, ఆయన కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాకు చెందినవాడని ప్రాథమిక ఆధారాలను బట్టి తెలుస్తోంది. ఈ ఏడాది జనవరిలో ఎర్రకోటను మరొక డాక్టర్ ముజమ్మిల్ గనై సందర్శించాడని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. అయితే, ఘటనకు ముందే (అక్టోబర్ 30న) ఉగ్రవాద అనుమానితుడిగా పేర్కొంటూ ముజమ్మిల్‌ను కశ్మీర్ పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరి ఫొటోలు దర్యాప్తు సంస్థలకు చిక్కాయి. ఈ ఇద్దరు డాక్టర్లు పుల్వామాకు చెందినవారే. వీరు అల్%-%ఫలాహ్ యూనివర్సిటీ (హర్యానా)లో పనిచేస్తున్నారు. ముజమ్మిల్, అతని సోదరుడు కొన్నేళ్ల క్రితం టర్కీని సందర్శించినట్లుగా ఆధారాలు ఉన్నాయి. పాకిస్థాన్‌కు చెందిన జైషే మహ్మద్ టెర్రరిస్టు సంస్థతో వీరికి ఒక హ్యాండ్లర్ ద్వారా సంబంధాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది.

వీళ్లిద్దరూ అల్%-%ఫలాహ్ యూనివర్సిటీలో పనిచేస్తున్నంత మాత్రాన మొత్తం యూనివర్సిటీ వారందరినీ అనుమానితుల జాబితాలో చేర్చడం తప్పు. ఉగ్రవాదుల ముఖ్యోద్దేశ్యం కూడా అదే. ఏదోవిధంగా మతోన్మాదాన్ని రెండు వర్గాల మధ్య రగిల్చి, ఆ వర్గాలను వీడదీసి, తమ పబ్బం గడుపుకుందామనే. అది సాగనీయకుండా చేయటమే ప్రభుత్వాలు, పాలకులు, ప్రతిపక్షాలు, ప్రజల కర్తవ్యం. రాజకీయాలు ప్రవేశించనంత వరకూ మతానికి సంబంధించిన గొడవలు అడపాదడపా జరుగుతాయి కానీ %-% మూకుమ్మడిగా చంపుకోవటాలూ, గృహ దహనాలూ, పెచ్చరిల్లిన వైషమ్యాలు... వంటివన్నీ కొంతమంది స్వలాభం కోసం రాజకీయాల్లోకి ప్రవేశించడం వల్లనే ఇవి జరుగుతున్నాయి. సమాజంలో వర్గాలు ఏర్పడినప్పుడే అణచటానికి వీలులేని విధంగా గొడవలు విస్తరిస్తాయి.

ఈ దాడి మరింత వికృతరూపం దాల్చకుండా ఉండడానికి ఒక ప్రధాన కారణం డా. జీవీ సందీప్ చక్రవర్తి. ఈయన 2014 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన సమయస్ఫూర్తితో అత్యంత చాకచక్యంగా వ్యవహరించారని కథనాలు వస్తున్నాయి. కొంతమంది పోస్టర్లు మాత్రమే చూస్తారు. సందీప్ చక్రవర్తి లాంటి పోలీసు అధికారులు ఆ పోస్టర్ వెనకాల 'ప్లాన్' కూడా కనిపెడతారు. కశ్మీర్ లోని నవ్‌గాంలో జైషే మహ్మద్ పోస్టర్లు చూసిన వెంటనే సందీప్ ఎంక్వైరీ చేయించారు. దాంతో 2,900 కిలోల ఐఈడీ, స్లీపర్ సెల్స్%-%నెట్‌వర్క్, ఇండియా మొత్తాన్ని కబళించే ఎత్తుగడలు బయటపడ్డాయి. 'అది కేవలం పోస్టర్' అని సందీప్ తీసిపారేసినట్లయితే ఈపాటికి దేశమంతటా ఎన్నో పేలుళ్లు సంభవించేవి. ఈ ఆఫీసర్ ఇప్పటికే ఆరు గాలంట్రీ అవార్డులు పొందారు. సందీప్ తెలుగువాడు కావటం మనందరికీ గర్వకారణం.

పూర్తి విచారణ తర్వాతే మిగిలిన చాలా అంశాలు వెలుగులోకి వస్తాయి. పేలుడులో చనిపోయిన డాక్టర్‌కు దేశంలో చాలా మందితో లింకులు ఉన్నాయని, వీరంతా 'టెర్రర్ స్ట్రయిక్స్' చేయటానికి ప్రయత్నాలు చేస్తున్న సమయంలోనే అదృష్టవశాత్తూ ఈ కుట్రభగ్నమైందని తెలుస్తోంది. అందుకే భారత ప్రభుత్వం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ, తదితర సంస్థలు ఘటనకు సంబంధించి లోతైన దర్యాప్తును చేపట్టాయి. వార్తా సంస్థలు, ప్రతిపక్షాలు కూడా ఆచితూచి వ్యవహరిస్తేనే నిజానిజాలు శీఘ్రగతిన బయటకు వస్తాయి. లేకపోతే 'నిప్పొకచోట, నీళ్ళు మరో చోట' అన్నరీతిలో అనేక అవరోధాలు కల్పించినవారవుతారు. వ్యవస్థీకృత నేరాలు తరచూ జరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్న మాట నిజం. అమెరికాలోని అధికార ప్రతినిధి%-% ఈ సందర్భంగా 'భారత్‌లోని దర్యాప్తు సంస్థలు క్రమపద్ధతిలో దర్యాప్తు చేస్తుండటం గమనార్హం' అని మీడియాకు చెప్పటం ఒక విధంగా ఉగ్రవాదుల చర్యలను పరోక్షంగా ఖండించినట్లే. భారతదేశ విదేశాంగమంత్రి జైశంకర్‌తో ఆ దేశపు డిఫెన్స్ సెక్రెటరీ మాట్లాడి, వివరాలు తెలుసుకోవటం కూడా ప్రస్తుత పరిస్థితుల్లో ఆసక్తిదాయకంగానే కనపడుతోంది.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కౌంటర్ టెర్రరిజం చర్యలు ప్రత్యేకంగా సత్ఫలితాలు ఇస్తున్నాయి.

నిజానికి ఉగ్రవాదుల చర్యలు అనేక దేశాలను వణికిస్తున్నాయి. మన చట్టాలను పటిష్ఠరీతిలో అమలుచేయటంతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థలను బలోపేతం చేసి, ఉగ్రవాద చర్యలకు కేంద్రం చాలావరకు చెక్ పెట్టిన మాట వాస్తవం. ఇలాంటి ఘటనలు జరగడానికి అవకాశం ఉన్న రాష్ట్రాలను ముందుగానే కేంద్రం హెచ్చరించి ముందు జాగ్రత్త చర్యలను తీసుకొనే విధంగా వాటిని సంసిద్ధపరచడం ద్వారా కూడా చాలావరకు సమస్యలు సమసిపోయాయి. సంసిద్ధంగా పోలీసు వ్యవస్థలూ, ఎన్ఐఏ లాంటి విభాగాల వల్ల ఎన్నో ఘటనలు ఆదిలోనే అంతమవుతున్నాయి. అయితే ఎర్రకోట పేలుడు లాంటి ఘటన దేశంలో ఎక్కడైనా జరిగితే... దేశంలో ఆందోళనలతో పాటు, విపక్ష నేతలు, మీడియా కూడా కేంద్రాన్ని, రాష్ట్ర

## వైసీపీ నేతల భూకబ్జాపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల వెల్లువ

మొదటి పేజీ తరువాయి

**ప్రధాన ఫిర్యాదులు**

కర్నూలు జిల్లా (కల్లూరు): పునులూరు గ్రామానికి చెందిన అయ్యస్వామి.. వైసీపీ పాలనలో స్థానిక నాయకులు తమ భూమిని అక్రమంగా ఆక్రమించి, పంటలను ధ్వంసం చేసి, దాడులు జరిపి తప్పుడు కేసులు పెట్టారని ఫిర్యాదు చేశారు. రికార్డులు మార్చి భూమిని పూర్తిగా ఆక్రమించారని, 2024 నవంబర్‌లో మరోసారి కుటుంబ సభ్యులపై దాడి చేసి అక్రమ కేసులు పెట్టారని, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని తెలిపారు.

కర్నూలు జిల్లా (వెల్దుర్తి): కోసానపల్లి గ్రామానికి చెందిన వెంకటరాము.. తమ వంశపారంపర్య భూమిని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఆమె మామ కంగాటి వెంకటరెడ్డి కలిసి మోసపూరిత అగ్రిమెంట్‌తో బలవంతంగా సంతకం చేయించి, అక్రమంగా స్వాధీనం చేసుకొని సాగు చేస్తున్నారని, వారికి పాస్‌బుక్ లేదా ప్రభుత్వ రికార్డు ఏదీ లేదని విజ్ఞప్తి చేశారు.

పల్నాడు జిల్లా (బొల్లాపల్లి): చక్రాయపాలెం గ్రామానికి చెందిన చంద్ర నాయక్.. గత వైసీపీ ప్రభుత్వంలో తమ పొలం చుట్టూ ఉన్న దారిని ఆపేశారని, అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని తెలిపారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా (జలదంకి): గట్టుపల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్.. తన తండ్రి ఆధార్‌కు భూ రికార్డులలోని పొరపాటు వల్ల 5.35 ఎకరాల భూమి తప్పుగా లింక్ కావడంతో వాహనమిత్ర సహా ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదని, భూమిని నోషనల్ ఖాతా నుండి తొలగించి పథకాలు అందజేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మరికొన్ని సమస్యలు: డి. పట్టా భూములను ఆక్రమించడం, రికార్డుల్లో మార్పులు చేసి భూములు నమోదు చేసుకోవడం, ఎండోమెంట్ భూమిగా చూపించడం వల్ల రిజిస్ట్రేషన్ నిలిచిపోవడం, కుటుంబ సభ్యుల మధ్య భూ వివాదాలను పెద్ద కుమారుడు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, స్థానిక తహసీల్దార్ రిజిస్ట్రేషన్‌ను అడ్డుకోవడం వంటి సమస్యలపై కూడా ప్రజలు ఫిర్యాదు చేశారు.

దీనితో పాటు పలువురు పెన్షన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా, మరికొందరు ఉద్యోగాల కోసం రెజ్యూమ్‌లు, అనారోగ్య సమస్యలకు ఆర్థిక సహాయం కోసం అభ్యర్థనలు అందించారు. నేతలు అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## పత్తి కొనుగోలు సమస్యలపై కేంద్రం సానుకూలం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై మంచి పురోగతి జరుగుతోందని వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాల, మత్స్య శాఖల మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో లేఖ ద్వారా సూచించిన ఆరు కీలక అంశాలపై ఇప్పటికే కేంద్రం నిర్ణయం తీసుకొని, మూడు అంశాల అమలు ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. దీంతో పత్తి కొనుగోలులో ఏర్పడిన సమస్యలు పరిష్కారం వైపు సాగుతున్నాయి.

అయితే, మోంథా తుఫాన్ ప్రభావంతో పత్తి నాణ్యత సీసీఐ నిర్దేశించిన ప్రమాణాలకు విరుద్ధంగా ఉండటంతో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని, మిగిలిన మూడు ప్రధాన అంశాలపై కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. అవి- ఎల్1, ఎల్2, ఎల్3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు, వాతావరణం కారణంగా తేమ శాతం 12% నుండి 18% వరకు ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయడం, వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధర తగ్గింపులతో కొనుగోలు చేయాలని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌ను అభ్యర్థించినట్లు తెలిపారు. ఈ అంశాల ప్రాధాన్యతను వివరించి, రైతులకు తక్షణ ప్రయోజనం కలిగేలా చూడాలని కోరారు. ఈ సమావేశంపై కేంద్ర టెక్స్టైల్ మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో అనుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశముందని మంత్రి వెల్లడించారు. రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకూ నిరంతరం అనుసరిస్తామని, కేంద్రం నుండి మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

సాగు, కొనుగోలు వివరాలు:

రాష్ట్రవ్యాప్తంగా 2025%-%26 ఖరీఫ్ సీజన్‌లో 5.39 లక్షల హెక్టార్లలో పత్తి సాగు జరిగి, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదయ్యే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. రైతులు పండించిన పత్తిని కనీస మద్దతు ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసిందని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీ, ప్రతి కొనుగోలు కేంద్రానికి జిల్లా మార్కెటింగ్ అధికారుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాష్ట్రంలో 11 మార్కెట్ యార్డులు, 64 జిన్నింగ్ మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 19 జిన్నింగ్ మిల్లుల ద్వారా రూ. 56.59 కోట్ల విలువైన 72,240 క్వింటాళ్ల పత్తిని 2,793 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు చెప్పారు.

అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనా, అధిక తేమ శాతం, కొన్ని జిల్లాల్లో పత్తి తీతలు పూర్తిగా ప్రారంభం కాకపోవడం, కొంతమంది రైతులు మొదటి, రెండవ తీత పత్తిని కలిపి విక్రయించాలని ఎదురు చూస్తుండటంతో, అన్ని కేంద్రాలలో కొనుగోలు పూర్తి స్థాయిలో జరుగాలంటే కొంత సమయం పడుతుందని మంత్రి వివరించారు. పత్తి కొనుగోలు కోసం కపాస్ కిసాన్ యాప్, సీఎం యాప్‌లలో రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునేటప్పుడు గ్రామాలలో పనిచేసే వ్యవసాయ సహాయకులు (వీఏఏ) చొరవ తీసుకొని రైతులకు సహాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

## హిడ్మా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా డెడ్‌లైన్..!

మొదటి పేజీ తరువాయి

"2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలని అమిత్ షా గడువు విధించారు. ఈ క్రమంలో జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో నవంబర్ 30లోగా హిడ్మా పనిపట్టాలని భద్రతా బలగాలకు ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆ డెడ్‌లైన్ కన్నా ముందుగానే ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో హిడ్మా మృతిచెందడం గమనార్హం. అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం జరుగుతోన్న ఆపరేషన్లను చూస్తుంటే.. మార్చి కంటే ముందుగానే నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని అంచనావేశాయి.

గెరిల్లా దాడుల స్పెషలిస్ట్ హిడ్మా.. మకాం మారుస్తూ ఆంధ్రాలో చిక్కి..!

దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయించారని గతంలో అమిత్ షా పేర్కొన్న సంగతి తెలిసిందే. హింసను, ఆయుధాలను వదిలేసి వారు లొంగిపోవాలని లేకపోతే మావోయిస్టుల అంతానికి ఆల్- అవుట్ ఆపరేషన్ నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి మారేడుమిల్లి ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు.

## ధాన్యం నగదు 24 గంటల్లోనే జమ

మొదటి పేజీ తరువాయి

పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రైతుల నుండి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 32,793 మంది రైతుల ఖాతాల్లో రూ. 560 కోట్ల 48 లక్షలు జమ చేసినట్లు తెలిపారు. ఈ కొనుగోలు గత సంవత్సరంతో పోల్చితే 30% అదనంగా పెరిగిందని, నిజాయితీగా, పారదర్శకంగా కొనుగోళ్లు చేస్తున్నామని తెలిపారు.

**చెల్లింపులో రికార్డు**

ముఖమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు, దేశంలోనే తొలిసారిగా 24 గంటలకే రైతుల ఖాతాలో నగదు జమ చేసేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటివరకు రూ. 560 కోట్ల 48 లక్షలు 24 గంటల్లోనే చెల్లించడం జరిగిందని, కొన్ని ఉదాహరణల్లో 5, 6 గంటల్లోనే నగదు బదిలీ అయినట్లు తెలిపారు.

**సాంకేతికత, లాజిస్టిక్స్**

రైతులు ధాన్యం అమ్మకాలు షెడ్యూల్ చేసుకోవడానికి వాట్సాప్ (73373, 59375) సేవలను తొలిసారిగా కల్పించామని, గోనె సంచుల సమస్య లేకుండా 6 కోట్ల 34 లక్షల గోతాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. అల్పపీడన తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు చర్యగా 50 వేల టార్పాలిన్లను రైతు సహాయ కేంద్రాల్లో ఉచితంగా అందించామని చెప్పారు. ఈ సీజన్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు.

సమావేశంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ ఎస్. ఢిల్లీ రావు పాల్గొన్నారు.

## నందిగామ వద్ద లారీని ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు

మొదటి పేజీ తరువాయి



నందిగామ: విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నందిగామ సమీపంలోని అనాసాగరం వద్ద మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొంది. ఈ ఘటనలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. నందిగామ శివారు అనాసాగరం బైపాస్ వద్ద లారీని ట్రావెల్స్ బస్సు ఓవర్‌టేక్ చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ఈ బస్సులో మొత్తం 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను శ్రీకాకుళం, ఒడిశా ప్రాంతాలకు చెందిన ప్రయాణికులుగా గుర్తించారు. పోలీసులు వెంటనే ఘటనాస్థలికి వెళ్లి క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడకు పంపించారు. బస్సు, లారీని క్రేన్‌తో తొలగించి జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

## పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి

మొదటి పేజీ తరువాయి

పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరితో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీసీఐ తుగ్లక్ చర్యల వల్ల రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు విధిలేక దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలువునా ముంచుతున్నాయని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ రెడ్డి అరవైసార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూటలు పంపుతున్నారు గానీ రైతుల సమస్యలు బడేబాయ్‌కు చెప్పరా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టారని.. మరి రైతులకు మద్దతు ధర ఇప్పించరా అంటూ నిలదీశారు. కపాస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలకంటే పంటపొలాల్లో దిష్టి బొమ్మలు నయమంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి పత్తి దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు సడలించారని.. కానీ రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 406 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాలు జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కాగా.. హరీష్ రావుతో పాటు పత్తియార్డును బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూదనాచారి, చల్లా ధర్మారెడ్డి, మాలోత్ కవిత పరిశీలించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంట దాకా అన్నీ సమస్యలేనని ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సమయానికి ఎరువులందవు, కరెంటు సరిగ్గా రాదు, రైతుబంధు రాదు, రుణమాఫీ లేదు, బోనస్, పంటల బీమా ఊసేలేదని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లు, కార్పొరేట్లకు లాభం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మేలుకోకపోతే తెల్ల బంగారం పత్తిని తెచ్చి జూబ్లీహిల్స్ ప్యాలెస్ ముందు పోస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ని సందర్శించాక పత్తి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో పత్తి రైతులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. తెలంగాణలో 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, బీజేపీ తప్పుడు విధానాల వల్ల పత్తి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సీసీఐ తుగ్లక్ వంటి పిచ్చి నిర్ణయాలు తీసుకొని రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లులన్నీ రెండు రోజులుగా మూతపడ్డాయి. పత్తి రైతులంతా అయోమయంలో ఉన్నారు. ఈరోజు రైతులకు పత్తిని అమ్ముకోవడానికి అవకాశం లేక అడ్డగోలుగా దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. పత్తికి మద్దతు ధర రూ. 8,100. కానీ, రూ.6 వేలకే రైతులు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. క్వింటాల్ మీద రూ.2000ల చొప్పున పత్తి రైతులు నష్టపోతున్నారు. మాటల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరచేతిలో వైకుంఠం చూపించి, చేతల్లో నరకం చూపిస్తున్నాయని అన్నారు. వరదలు, తుఫాన్‌ల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతే తుగ్లక్ నిర్ణయాలతో మరింత ఇబ్బంది పెట్టడం సరికాదు. ఒకవైపు అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిపోయింది. పంట చేనులన్నీ దెబ్బతిన్నాయి. పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 8 నుంచి 12 శాతం తేమ విధానాన్ని సవరించి, కపాస్ యాప్ ని రద్దు చేయండి. స్మార్ట్ ఫోన్లు లేకపోవడం వల్ల కపాస్ యాప్‌లో నమోదు చేయడం రైతులకు కష్టమైన పని. గత సంవత్సరం లాగానే 12 క్వింటాల పత్తి కొనాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. బీజేపీ ఎంపీలు ఒక్కసారి కూడా నోరు విప్పరు. రైతుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడగరు. కేసీఆర్‌ని, బీఆర్ఎస్‌ని తిట్టడం తప్ప బీజేపీ ఎంపీలకు మరో పని చాతకాదు. కాంగ్రెస్ ప్రశ్నించదు. బీజేపీ అడగదు అంటూ మండిపడ్డారు. రైతులను తీవ్రంగా ఇబ్బందులు పెట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా?. యూరియా బస్తాల కోసం రైతులను లైన్‌లో నిల్చోపెట్టినందుకు విజయోత్సవాలా?. ములుగు నియోజకవర్గంలో చింతకుంట, మంగపేట మండలాల నుంచి వచ్చిన రైతు వెంకటేశ్వర్లు, రైతు లక్ష్మయ్య మక్కలు అమ్మడానికి ఎనుమాముల మార్కెట్‌కి వచ్చారు. క్వింటల్ మక్కలు రూ.1800 కు రైతులు అమ్ముతున్నారు, రూ.2400 మక్కకు మద్దతు ధర. మక్క రైతులు ఒక క్వింటాలకు రూ.570 నష్టపోతున్నారు. ఎవరికైనా మక్క రైతులకు పైసలు విడుదల చేశారా అని మార్క్ ఫెడ్ అధికారులను అడిగితే.. రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి కూడా విడుదల చేయలేదని సమాధానం ఇచ్చారు. పోయిన యాసంగిలో రైతులకు రావలసిన రూ.1,100 కోట్ల బోనస్‌ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఈ సంవత్సరం కొన్న రైతులకు కూడా రూ.1,400 కోట్ల బకాయిలు పడ్డాయి. పంటల బీమా తెస్తామన్న కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు అయినా పంటల బీమాను రైతులకు అందించడంలో విఫలమైంది. పంటల బీమా ఉండి ఉంటే నష్టపోయిన పంటకు రైతులకు నష్టపరిహారాలు అందేది కదా. బోనస్ ఎగ్గొడివితి. రైతుబంధు రెండు పంటలకు ఎగబెట్టింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కరెంటు నుండి కాంట దాకా అన్నీ సమస్యలే. కరెంటు లోవోల్టేజ్ వల్ల ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయన్నారు. రైతుబంధు రాదు. రుణమాఫీ జరగదు. బోనస్ ఎగ బెడతావు. పంటల బీమా లేదు. ఇంతే కదా రేవంత్ రెడ్డి. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా? అని ప్రశ్నించారు. సిఎం రేవంత్ ఢిల్లీకి పోయి ప్రధానమంత్రిని కలిసి నిబంధనలు ఎత్తివేసి పత్తికొనే విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. వరంగల్ వరదల్లో 20 వేల ఇండ్లు మునిగిపోయాయి. సకాలంలో గేట్లు ఎత్తి ఉంటే వరంగల్ నగరం మునిగిపోయేది కాదు. మునిగిపోయిన ఇళ్లకు రూ. 15 వేలు ఇస్తామన్నారు. రెండు నెలలు అయింది ఒక రూపాయి ఇవ్వలేదు. వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## హిడ్మా మృతి, 28 మంది అరెస్టు

మొదటి పేజీ తరువాయి



మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో దొరికిన డెయిరీలో వీరి సమాచారం లభించడంతో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

కీలక నేతలు అరెస్టు

పోలీసులకు చిక్కిన 28 మందిలో మావోయిస్ట్ పార్టీకి చెందిన కీలక సభ్యులు ఉన్నట్లు స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) అధికారులు గుర్తించారు. వారిలో, ఆ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జికి రక్షణగా ఉన్న తొమ్మిది మంది సుశిక్షితులైన కమాండోలు, దేవ్ జికి రక్షణ దళం కమాండర్ జ్యోతి సైతం ఉన్నారని అధికారులు వెల్లడించారు. మిగతా 19 మంది, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాకు రక్షణగా ఉన్న ప్లటూన్ సభ్యులని ఎస్ఐబీ అధికారులు తెలిపారు.

వీరంతా ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన మావోయిస్టు పార్టీ వారని, వారికి గోండు భాష, కొంతమందికి కొద్దిగా హిందీ తెలుసునని అధికారులు వివరించారు. గోండు భాషతో పాటు ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ లలో మాట్లాడే భాష తెలిసి వారితో తెలుగులోకి అనువదించే వారి కోసం పోలీస్ అధికారులు అన్వేషణ చేస్తున్నట్లు తెలిపారు.

# "నశా ముక్త్ భారత్"కు బాలానగర్‌లో ఘన ప్రమాణం:

# డ్రగ్స్ లేని సమాజ స్థాపనకు ప్రతిజ్ఞ

ఇది కథ నిజం న్యూస్

"నశా ముక్త్ భారత్ అభియాన్" 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించడం, వారి సృజనాత్మకతను ప్రోత్సహించడం, భవిష్యత్తును రక్షించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, బాలానగర్ నర్సాపూర్ క్రాస్ రోడ్స్ వద్ద బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఐపీఎస్, గారి పర్యవేక్షణలో "నశా ముక్త్ భారత్ అభియాన్" ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ... నశా ముక్త్ భారత్ అభియాన్ ప్రమాణాన్ని చదివించి, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి





ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువత, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, సమాజంలో అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలను రక్షించాల్సిన అవసరం ఉందని ఆయన ప్రత్యేకంగా వెల్లడించారు. అవగాహన, కఠిన చర్యలు, ప్రజల సక్రియ భాగస్వామ్యం ద్వారానే 'నశా ముక్త భారత్' నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అనంతరం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ప్రసంగిస్తూ... 2026 నాటికి తెలంగాణలో మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రచారాలు, శిక్షణ, పునరావాస చర్యలు, సమాజ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కీలక కార్యక్రమంలో బ్రైట్ కాన్సెప్ట్ హై స్కూల్, శ్రీ సాయి విద్యానికేతన్, బ్రైట్ స్కాలర్స్, సీఐటీడీ, నైపర్ విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు, సమాజాన్ని 'డ్రగ్-ఫ్రీ తెలంగాణ' వైపు నడిపించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ అవలోకనం డ్రగ్స్ రహిత సమాజం కోసం సాగే పోరాటంలో ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసింది. ఈ కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, బాలానగర్ ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది.... విజయ్ కుమార్

- గజ్వేల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు గా మిందె నరేష్ నియామకం.

ఇది కథ నిజం న్యూస్

గజ్వేల్ లోని తన పార్టీ కార్యాలయంలో నరేష్ కు నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని, కొద్దిగ ఓపికతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం గజ్వేల్ లోని పార్టీ కార్యాలయం లో రాజిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మిందె నరేష్ కి కి నియామక పత్రం అందజేశారు. ఇట్టి నియామక పత్రాన్ని టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, గజ్వేల్ మాజీ ఎంపీపీ నాయిని యాదగిరి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి గార్ల చేతులమీదుగా ఎందుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన నరేష్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సంతోషంగా స్వీకరికరిస్తున్నానని ఇట్టి నియామకానికి సహకరించిన టీపీసీసీ రాష్ట్ర ఎస్ సి సెల్ అధ్యక్షులు నాగరి గారి ప్రీతం కి, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి కి, జిల్లా మంత్రి పొన్నం



ప్రభాకర్ కి, సీనియర్ నాయకులు మైనం పల్లి హనుమంత్ రావు కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి గోపాల్ రావు, తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్, విష్ణు వర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ క్యాసారం బాబా, వేణుగోపాల్, పంజాల రాజు, మిందె రాజు మరియూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని సందర్శించిన తహసిల్దార్

ఇది కథ నిజం న్యూస్

కొండపాక మండల పరిధిలోని కొండపాక గ్రామానికి చెందిన గడీల బాలవ్వ ఇందిరమ్మ ఇల్లును పూర్తిచేసిన సందర్భంగా కొండపాక మండలంలోని ఎంపీడీవో , తాసిల్దార్,మండల ఏఈ శిల్ప, గ్రామ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ పట్టా పరుశు రాములు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటిని పూర్తి చేసిన లబ్ధిదారులగు గడీల బాలావ్వ ఇంటిని సందర్శించడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రంలోని ఇందిరమ్మ మోడల్ హౌస్ ను సందర్శించిన తర్వాత మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అతి తక్కువ కాలంలో బహు బలహీన వర్గాల





ప్రజలందరికీ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంలో కాంగ్రెస్ కీలకపాత్ర వహించారు. మంజూరు చేయడంతో పాటు పర్యవేక్షణలో ఉండి నిర్మాణంలో కీలక పాత్ర వహిస్తుంది. ఇప్పటికే మండలంలోని అనేక గ్రామాల్లో మొదటి దశలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి దశకు వచ్చాయి. పూర్తయిన ప్రతి ఇంటికి బిల్లులు వెంటనే అందించడం జరిగింది. ఇండ్లు మంజూరైన వారు ఇంటి నిర్మాణంలో కీలకపాత్ర వహించడంతో పాటు వాళ్ళు చాలా సంతోషంగా ఆనందంగా ఉంటూ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. పార్టీలకతీతంగా పేదల కోసమే మంజూరు పార్టీల కతీతంగా పేదల సంక్షేమ కోసమే పనిచేసే ప్రభుత్వం అని కొనియడం జరిగింది. పూర్తయిన ఇల్లును పరిశీలించి చూశాక లబ్ధిదారి కళ్ళల్లో ఆనందం కలిగిందని వాపోయారు. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా అది పూర్తిస్థాయిలో అర్హులకు అదే విధంగా ప్రయత్నం చేస్తున్నామని పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం, గజవెల్లి సుదర్శన్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సాయిబాబా, ఎంపిటిసి అంజయ్య, మాజీ ఎంపీపీ కనక రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సిద్దులు,పంభాల సురేందర్, ఎ ఎం సి డైరెక్టర్ రాజు, అడ్వకేట్ రాజు, అడ్వేకట్ శ్రీకాంత్, రేపాక స్వామి తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# ఆదేశాలు పట్టించుకోని ఆర్డీవో పై ప్రధాన న్యాయమూర్తి సీరియస్

- కోర్టు ఆదేశాలతో తొర్రూరు ఆర్డిఓ కార్యాలయం జప్తు

ఇది కథ నిజం న్యూస్

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలానికి చెందిన రైతులు సాదు ధర్మారెడ్డి, కోరిపల్లి శ్రీనివాస్ రెడ్డి, కోరిపెల్లి వెంకన్న లు తమ భూభాగాల గుండా వెళ్లిన ఎస్సారెస్పీ కాల్వ కారణంగా పూర్తి నష్టపరిహారం అందలేదన్న కారణంతో 2000సంవత్సరం నుండి న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తున్నారు. ఈ కేసును 2024లో విచారించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ, ముగ్గురు రైతులకు తగిన పరిహారం చెల్లించాలని తొర్రూరు ఆర్డీవోకు







స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆదేశాలను హైకోర్టులో సవాల్ చేసినప్పటికీ, జిల్లా కోర్టు నిర్ణయాన్ని అమలు చేయకుండ ఆర్డిఓ తాత్సారం ప్రదర్శించినట్లు కోర్టు అభిప్రాయపడింది. కోర్టు ఆదేశాల అమలులో నిర్లక్ష్యం చూపిన నేపథ్యంలో, ప్రధాన న్యాయమూర్తి తొర్రూరు ఆర్డీవో కార్యాలయాన్ని జప్తు చేయాలని ఆదేశిస్తూ కీలక తీర్పు ఇచ్చారు. కోర్టు అధికారుల సమక్షంలో ఆఫీసు బీరువాలు, కంప్యూటర్లు, కుర్చీలు, పత్రాలు సహా వివిధ సామాగ్రిని ప్రైవేట్ వాహనంలో బయటికితరలించారు. ఈ ఘటనతో కార్యాలయంలో హడావిడి చోటుచేసుకోగా, జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రైతుల నష్టపరిహార కేసులో వెలుగులోకి వచ్చిన ఈ పరిణామం, అధికారుల నిర్లక్ష్యం ఎంతదూరం వెళుతుందో మరోసారి చూపించింది అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ

- అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ సున్నం లలిత

ఇది కథ నిజం న్యూస్



అశ్వరావుపేట మండలంలోని మద్ది కొండ గ్రామంలో మోడియం సీతారాముల అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్ని వారి ఆశీస్సులు తీసుకున్న అశ్వరావుపేట నియోజకవర్గం, బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ శ్రీమతి సున్నం లలిత. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# నేడే బీఆర్ఎస్ ర్యాలీ

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి ఆధ్వర్యంలో



ఇది కథ నిజం న్యూస్

ములకలపల్లి మండలం అంతా గుంతలమయంగా మారిన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ర్యాలీని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ ఆదేశాల మేరకు ములకలపల్లి బస్టాండ్ సెంటర్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకూ ప్రదర్శనగా వెళ్లి, ఎంపీడీఓకు వినతిపత్రం అందజేచున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని తెలిపారు.

# అహ్మదీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం

ఇది కథ నిజం న్యూస్

గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం 9:34 గంటలకు శిబిరం చేరుకున్న కలెక్టర్, బాధ్యత వహించాల్సిన సిబ్బంది దాదాపు అందరూ డ్యూటీలో లేకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీ



సమయంలో ప్రస్తుతమున్నవారిలో ఎచ్ ఈ ఓ సత్యనారాయణ రెడ్డి, ఆయమ్మ మాత్రమే ఉండగా, మెడికల్ ఆఫీసర్‌తో సహా మిగతా సిబ్బంది పూర్తిగా గైర్హాజరు కావడం కలెక్టర్‌ను ఆగ్రహానికి గురిచేసింది. కలెక్టర్ వెంటనే అటెండ్ రిజిస్టర్‌ను పరిశీలించి గైర్హాజరు సిబ్బంది పేర్లను నమోదు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, సమయానికి డ్యూటీకి రాని తీరును తీవ్రంగా పరిగణిస్తూ, ఒక రోజు జీతం కోత విధించాలని డీఎం%డ%హెచ్ఓకి ఫోన్ ద్వారా ఆదేశించారు. అలాగే, ఆరోగ్య వ్యవస్థలో నిర్లక్ష్యానికి తావుండదని, తదుపరి ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని అధికారి స్పష్టం చేసినట్లు తెలిసింది. కలెక్టర్ తనిఖీ కారణంగా వైద్య సిబ్బందిలో కలకలం రేగినట్లు సమాచారం.

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం ఐటీడీఏ క్రీడా పోటీల్లో : ఎమ్మెల్యే జారే



ఇది కథ నిజం న్యూస్

ఉమ్మడి ఖమ్మం ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర క్రీడా పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో కలసి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గిరిజన పిల్లలు ఎంతో ప్రతిభావంతులన్నారు. పట్టుదల ఉంటే ఏ రంగంలో అయినా ముందుకు వెళ్లగలరన్నారు. ఈ క్రీడా పోటీలు మీరు మీ ప్రతిభను చూపించి మంచి అవకాశాలు కల్పించుకోవాలన్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సాహం అందిస్తోందని పాఠశాలలలో మౌలిక సదుపాయాలు క్రీడా సామగ్రి శిక్షణ వంటి విషయాలపై మరింత దృష్టి పెట్టనున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి వాలీబాల్, అచ్చురి, ఆటలలో పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహూల్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తేల్లం వెంకట్రావు, క్రీడా అధికారులు, పాఠశాల అధ్యాపకులు, ఐటీడీఏ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బన్నీతో బాలీవుడ్ హీరో... ఇక బాక్సాఫీస్ తగలబడిపోద్ది



ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో ప్రస్తుతం టాప్ నిర్మాణ సంస్థల్లో ఒకటి హెంబలే ఫిల్మ్స్. ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో ప్రస్తుతం టాప్ నిర్మాణ సంస్థల్లో ఒకటి హెంబలే ఫిల్మ్స్. కేజీఎఫ్ సినిమాలు, సలార్, తాజాగా మహావతార నరసింహ సినిమాలు ఈ నిర్మాణ సంస్థ నుంచే వచ్చి భారీ హిట్లు కొట్టాయి. దీంతో శాండల్‌వుడ్ లో హెూంబలే సంస్థకు ఓ క్యాలిబర్ క్రియేట్ అయ్యింది. అలాగే రెబల్ స్టార్ ప్రభాస్ తోనూ ఫ్యూచర్ లో ఇంకో రెండు సినిమాలు చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. తాజాగా మరోవార్త సంచనలం సృష్టిస్తుంది. ఈ నిర్మాణ సంస్థ బాలీవుడ్ కింగ్ షారుఖ్ ఖాన్, దక్షిణ భారత ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ కాంబోలో మల్టీ స్టారర్ మూవీ ప్లాన్ చేస్తున్నట్లు కన్నడ ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం సాగుతుంది. అలాగే ఈ సినిమాకు సెన్సేషనల్ డైరెక్టర్, కేజీఎఫ్, సలార్ ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించనున్నారని టాక్ వినిపిస్తుంది. ఈ కాంబోలో ఈ ప్రాజెక్ట్ పాన్‌ఇండియా స్థాయిని మించి తెరకెక్కనుందని టాక్. ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఈ సినిమా బాక్సాఫీస్ ను షేక్ చేస్తుందని అంటున్నారు. అందుకే హెంబలే ఫిల్మ్స్ ఇప్పటికే ఈ కాంబోను ఒప్పించే పనిలో పడిందట. ఈ ప్రాజెక్ట్ పై చర్చలు కూడా ప్రారంభించినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఇప్పటికే బన్నీ, షారుఖ్ దృష్టికి తీసుకెళ్లాయని సమాచారం. ప్రశాంత్ నీల్ పవర్ ఫుల్ దర్శకత్వంలో ఈ సినిమా యాక్షన్ సీక్వెన్స్ గా తెరకెక్కుతుందని, అలాగే ఇది భారతీయ సినీ ఇండస్ట్రీలో కొత్త బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తుందని అంటున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కానీ, ఇంతటీ భారీ కాస్ట్ ఉన్న ప్రాజెక్ట్ ఊహించుకుంటేనే ఫ్యాన్స్ కు గూస్ బంప్స్ వస్తున్నాయి. కానీ ఒకవేళ ఈ సినిమా గానీ ఓకే అయితే మాత్రం ఈ డికేడ్ లోనే భారీ యాక్షన్ సినిమా అయ్యే ఛాన్స్ ఉంది. మరోవైవు, ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఇది సన్ పిక్చర్స్ పై రూపొందుతుంది. ఈ సినిమా ఇంటర్నేషనల్ లెవెల్ లో తెరకెక్కిస్తున్నారు. దీపికా పదుకొణే హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే షారుఖ్ కింగ్ సినిమాతో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయన జాతీయ ఉత్తమ నటుడు అవార్డు కూడా గెలుచుక్నురు. జవాన్ సినిమాలో నటనకుగానూ షారుఖ్ కు ఈ పురస్కారం దక్కింది.

# శృతిమించితే తప్పదు శిక్ష.. ఆసక్తి పెంచుతున్న ప్రియాంక కొత్త పోస్ట్!



ఒకప్పుడు బాలీవుడ్ లో సినిమాలు చేసి.. ఆ తర్వాత హాలీవుడ్ లో వరుస సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ గ్లోబల్ స్టార్ గా పేరు సొంతం చేసుకుంది ప్రియాంక చోప్రా. ఈమధ్య మళ్లీ ఇండియాలో కూడా సత్తా చాటడానికి సిద్ధమైంది.. అందులో భాగంగానే సౌత్ లో అందులోనూ తెలుగులో ఒక పాన్ ఇండియా సినిమా చేస్తోంది. అదే ఎస్ఎస్ఎంబి 29. రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో వస్తున్న ఈ ఎస్ఎస్ఎంబి 29 మూవీలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తోంది. అలాగే ఇందులో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా రాబోతున్న ఈ సినిమాలో తన పార్ట్ లో కొంత భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈమె.. ఇప్పుడు మరొకసారి ఇండియాలో అడుగు పెట్టింది. మిగిలిన షూటింగ్ కోసం ఇండియాలో అడుగుపెట్టిన ప్రియాంక చోప్రా.. తన కూతురితో ఇండియాకి చేరుకున్నట్టు ఫోటోలను ఇన్స్టాగ్రామ్ ద్వారా పంచుకుంది..ఇదిలా ఉండగా.. ఈ సినిమా ప్రారంభం అయినప్పటి నుండి ప్రియాంక చోప్రా ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. అందులో భాగంగానే.. రీసెంట్ గా ప్రియాంక చోప్రా తన సోషల్ మీడియా ఖాతాలో పెట్టిన ఒక మిస్టీరియస్ పోస్ట్ అందరిలో కొత్త అనుమానాలు రేకెత్తిస్తోంది. మరి ఇంతకీ ప్రియాంక చోప్రా పెట్టిన ఆ పోస్టులో ఏముంది అనేది చూస్తే..'నేను అందరిపై ప్రేమతోనే ఉంటాను. అందర్నీ అర్థం చేసుకుంటాను. కానీ నన్ను ఎవరైనా అగౌరవ పరిస్తే వారితో నా రిలేషన్ ని కట్ చేసుకుంటాను.. వారిని దూరం చేసుకోవడానికి రెండు సార్లు ఆలోచించను. అలాంటి వారిని దూరం పెట్టడంలో నాకు ఎలాంటి సమస్య లేదు.. శృతిమించితే శిక్ష తప్పదు " అంటూ పెట్టింది. అంతేకాకుండా ఆ నోట్ తో పాటు "లాల్.. ఇంకెవరైనా సంబంధం కలిగి ఉన్నారా" అనే క్యాప్షన్ కూడా జోడించింది.అయితే ప్రియాంక చోప్రా పెట్టిన పోస్ట్ క్షణాల్లో వైరల్ అవ్వడంతో చాలామంది నెటిజన్లు ఇదేంటి ప్రియాంక చోప్రా ఇలాంటి పోస్ట్ పెట్టింది. ఆమె తన వ్యక్తిగత జీవితంలో ఏమైనా సమస్యలు ఎదుర్కొంటోందా? భర్తతో సమస్యలా? లేకపోతే తన ప్రొఫెషనల్ లైఫ్ లో ఎవరితోనైనా సమస్యలు ఎదుర్కొంటోందా? అనే అనుమానం ఈ పోస్ట్ చూసిన చాలా మందిలో కలుగుతోంది. అయితే ప్రియాంక చోప్రా ఇంతటితో ఆగకుండా మరో పోస్ట్ కూడా పెట్టింది. అదేంటంటే.."తిరుగుబోతు కంటే ఒక బిచ్చగాడు ఎంతో బెటర్" అన్నట్లుగా పెట్టింది. అయితే ప్రియాంక పెట్టిన ఈ పోస్టులన్నీ చూస్తూ ఉంటే మాత్రం ఆమె ఏదో విషయంలో గట్టిగానే హర్ట్ అయినట్టు అర్థం అవుతుంది. మరి ప్రియాంక చోప్రా పెట్టే పోస్టులు ఎవరిని ఉద్దేశించి పెడుతోంది అనేది తెలియాల్సి ఉంది. ఇక ప్రియాంక చోప్రా రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తన బాల్యంలో ఎదుర్కొన్న చేదు సంఘటనల గురించి కూడా బయట పెట్టింది.

# విజయ్ దేవరకొండ మీద నెగటివిటి పోయిందా?



హీరోగా ఎంట్రీ ఇచ్చి తక్కువ టైమ్ లోనే ఎక్కువ క్రేజ్ సంపాదించుకున్నాడు. ఏకంగా స్టార్ హీరోగా మారాడు. ఇదంతా ఎవరి కోసమో ఇప్పటికే అర్థమైపోయింటుంది. ఆయనే విజయ్ దేవరకొండ. ఎలాంటి సినీ బ్యాక్ గ్రౌండ్ లేదు.. కానీ సినిమాల్లో నటించాలనే తపన.. అనేక మంది హీరోల్లాగే నిర్మాతల చుట్టూ తిరిగాడు. హీరోగానే కాదు.. ఏ రోల్ అయినా చేస్తానని ఫిక్స్ అయ్యాడు. వచ్చిన చిన్న పాత్రలు వదులుకోకుండా నటించాడు. కట్ చేస్తే.. హీరోగా ఎంట్రీ ఇచ్చి తక్కువ టైమ్ లోనే ఎక్కువ క్రేజ్ సంపాదించుకున్నాడు. ఏకంగా స్టార్ హీరోగా మారాడు. ఇదంతా ఎవరి కోసమో ఇప్పటికే అర్థమైపోయింటుంది. ఆయనే విజయ్ దేవరకొండ. మూవీ రిజల్ట్ తో సంబంధం లేకుండా వరుస సినిమాల్లో నటిస్తున్నారు విజయ్. ఓ రేంజ్ లో క్రేజ్ దక్కించుకుని దూసుకుపోతున్న ఆయన.. ప్రస్తుత యూత్ కు బ్రాండ్ ఐకాన్ గా మారారు. వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ సందడి చేస్తున్న విజయ్.. ఇప్పుడు వివిధ పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్నారు. రీసెంట్ గా కింగ్ డమ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన దేవరకొండ బాయ్.. ఇప్పుడు మరో రెండు బడా సినిమాల్లో నటిస్తున్నారు. నువ్విలా సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చిన విజయ్.. ఫస్ట్ రెండు చిత్రాలతో ఎలాంటి గుర్తింపు సంపాదించుకోలేదు. ఆ తర్వాత నాని ఎవడే సుబ్రహ్మణ్యం మూవీతో ఒక్కసారిగా అందరి దృష్టిలో పడ్డారు. పెళ్లి చూపులు మూవీతో హీరోగా మారిన విజయ్.. అర్జున్ రెడ్డి సినిమాతో కొత్త ట్రెండ్ సెట్ చేశారు. బాక్సాఫీస్ వద్ద వేరే లెవెల్ హిట్ ను సొంతం చేసుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక సినిమాల్లో నటిస్తూ ఫుల్ గా సందడి చేస్తున్నారు. అదే సమయంలో విజయ్ లో ఇప్పుడు చాలా ఛేంజ్ వచ్చిందని సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఈ మధ్య డౌన్ టు ఎర్త్ లో మాట్లాడుతున్నారనే చెప్పాలి. నిజానికి.. విజయ్ కు సోషల్ మీడియా లో కాస్త నెగిటివిటీ ఉండేది. యాటిట్యూడ్ సహా వివిధ విషయాల్లో ట్రోల్స్ వచ్చేవి. కొంతమంది ఆడియన్స్, నెటిజన్లు.. ఆయనను చాలా విమర్శించేవారు. విజయ్ కు యాటిట్యూడ్ ఎక్కువగా ఉందనే అనేవారు. లైగర్ టైమ్ లో అది చాలా కనిపించింది. యాంటీ ఫ్యాన్స్ కూడా క్రియేట్ అయ్యారు. నిజానికి యాటిట్యూడ్ కాదు అది.. విజయ్ ఎప్పుడూ హానెస్ట్ గా మాట్లాడుతుంటారు. తనకు ఏం అనిపిస్తే అదే బయటకు వ్యక్తపరుస్తారు. మనసులో అనిపించిందే.. ఆయన నోటి నుంచి మాట రూపంలో బయటకు వస్తుంది. దీంతో చాలా నెగిటివిటీ వచ్చేది. అయితే ఆ విషయంలో విజయ్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారో లేక మరేం జరిగిందో తెలియదు గానీ.. ఇప్పుడు చాలా మార్పు కనిపిస్తుందనే చెప్పాలి. ఇప్పుడు కూడా తనకు అనిపించింది మాట్లాడుతున్నా.. అది డౌన్ టు ఎర్త్ గానే ఉంటుంది. మీడియా ముందుకు వచ్చినా, ఏ ఈవెంట్స్ లో అయినా కాస్త డిఫరెంట్ గానే కనిపిస్తున్నారు. యాటిట్యూడ్ అని విమర్శించిన వారి నోళ్లు మూయిస్తున్నారు. ప్రజలకు బాగా చేరువయ్యారు. వాళ్లు కూడా విజయ్ ను బాగా అర్థం చేసుకున్నట్లు కనిపిస్తున్నారు. యాటిట్యూడ్ కాదు.. కేవలం సూటిగా ఏది అనిపిస్తే అదే విజయ్ మాట్లాడుతారని తెలుసుకున్నారు. దీంతో ఇప్పుడు విజయ్ పై ఉన్న నెగిటివిటీ పోయినట్టు కనిపిస్తుంది. ఆయన రీసెంట్ మూవీ కింగ్ డమ్ ప్రమోషన్ల సమయంలో విజయ్ మాట్లాడితే పాజిటివ్ ఎనర్జీ క్రియేట్ అయింది. అ సమయంలో ఇప్పుడు విజయ్ ను టాప్ లో కూర్చోబెట్టేందుకు ఆడియన్స్ కూడా సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్నారు.

# అందరూ విలన్ ను చేయాలని చూశారు



అసలు విషయానికొస్తే టాలీవుడ్ లో నటుడిగా మంచి గుర్తింపును సంపాదించుకున్న సత్యదేవ్ హీరోగా మాత్రం తనను తాను ఎలివేట్ చేసుకోలేకపోతున్నారు. సినీ ఇండస్ట్రీకి చాలా మంది వస్తూంటారు. కానీ అందులో కొందరు మాత్రమే తమకంటూ ఓ స్పెషల్ ఐడెంటిటీని క్రియేట్ చేసుకోవాలని ప్రయత్నిస్తూ ఉంటారు. ఆ గుర్తింపు కోసం ఎంత కష్టమైనా సరే ఆలోచించకుండా ముందుకెళ్తూ ఉంటారు. అయితే ఎంత కష్టపడినా సినీ ఇండస్ట్రీలో వారి కష్టానికి తగ్గ గుర్తింపు వస్తుందని చెప్పలేం. దానికి లక్ కూడా కలిసిరావాలి. కింగ్‌డమ్ సినిమాతో మెప్పించిన సత్యదేవ్ అసలు విషయానికొస్తే టాలీవుడ్ లో నటుడిగా మంచి గుర్తింపును సంపాదించుకున్న సత్యదేవ్ హీరోగా మాత్రం తనను తాను ఎలివేట్ చేసుకోలేకపోతున్నారు. సత్యదేవ్ హీరోగా పలు సినిమాలు చేసినప్పటికీ వాటిలో ఏదీ కమర్షియల్ గా బ్లాక్ బస్టర్ అవలేదు. మంచి నటుడు, అంతకు మించిన పెర్ఫార్మర్ కూడా. రీసెంట్ గా వచ్చిన కింగ్‌డమ్ సినిమాతో నటుడిగా మరోసారి ప్రూవ్ చేసుకున్నారు సత్యదేవ్. ఆ టైమ్ లో చాలా బాధేసింది కింగ్‌డమ్ సినిమా రిలీజై మంచి రెస్పాన్స్ అందుకున్న నేపథ్యంలో సత్యదేవ్ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తనను విలన్ చేయాలని చాలా మంది చూసినట్టు చెప్పారు. ఓ పెద్ద నిర్మాత ఒకరు తనను ఒక సందర్భంలో కలిసి ఆయన నిర్మించే సినిమాలో విలన్ గా చేయమన్నారని, తనకు హీరో అవాలనే కోరిక ఉండటంతో విలన్ గా చేయనని చెప్పానని సత్యదేవ్ చెప్పారు. దానికి ఆ నిర్మాత ఎందుకు విలన్ గా చేసుకోవచ్చు కదా, విలన్ గా అయి, సినిమాలు చేస్తే పెద్ద హీరోలంతా నిన్ను కనీసం మూడు నాలుగు సినిమాల్లో పెట్టుకుంటారు. నీ సినిమాలు ఎలాగూ ఆడవు కదా అని తన ముఖం మీదే చెప్పాడని, ఆయన మాటలకు చాలా బాధేసిందని చెప్పారు. బాగానే యాక్ట్ చేస్తా కదా ఎందుకు నా సినిమాలు ఆడట్లేదనే యాంగిల్ లో మాత్రమే తాను ఆలోచించేవాడినని సత్యదేవ్ చెప్పారు. ఆ కారణంతోనే గాడ్ ఫాదర్ చేశా చుట్టుపక్కల వాళ్లు మత్రం బాగా నటిస్తావు కదా విలన్ అయిపో అనేవారు, కానీ తాను మాత్రం బాగా చేస్తే హీరో అవాలి కానీ విలన్ అవడమేంటనుకునే వాడినని చెప్పారు. అయితే తనకు విలన్ గా చేయడం ఇష్టం లేకపోయినా గాడ్ ఫాదర్ సినిమాలో ఆ రోల్ చేయడానికి ఓ కారణం ఉందని, చిరూ సినిమాలో నటిస్తే, డైరెక్టర్ల కంట్లో పడి తనకు అవకాశాలొస్తాయని కన్విన్స్ చేయడంతోనే ఆ సినిమా చేసినట్టు సత్యదేవ్ చెప్పుకొచ్చారు.

# అనసూయని చూసి కన్నీళ్లు పెట్టుకున్న రష్మీ.. దెబ్బకు గొడవలకు క్లారిటీ!



బుల్లితెరపై గత పుష్కర కాలంగా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న ఏకైక కామెడీ షో జబర్దస్త్. బుల్లితెరపై గత పుష్కర కాలంగా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న ఏకైక కామెడీ షో జబర్దస్త్. ఈ ఏడాదికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఒక ఈవెంట్ ను చాలా ఘనంగా నిర్వహించారు నిర్వాహకులు. ఇప్పటికే ఈ ఈవెంట్ కి సంబంధించిన రెండు ఎపిసోడ్లను టెలికాస్ట్ చేయగా.. అవి బాగా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇప్పుడు మరో ప్రోమోని పంచుకున్నారు. ఈ ప్రోమోలో స్టేజ్ పై అనసూయను చూడగానే రష్మీ కన్నీళ్లు పెట్టుకుంది. ఆమెను హగ్ చేసుకుని తన బాధను వ్యక్తం చేసింది. అంతేకాదు గతంలో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న వార్తలకు ఒక్కసారిగా క్లారిటీ ఇచ్చారు ఈ లేడీ యాంకర్లు. ప్రస్తుతం ఈ ప్రోమో వైరల్ గా మారింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. జబర్దస్త్ షోలో 9 సంవత్సరాల పాటు యాంకర్ గా చేసి భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది అనసూయ. అయితే అనూహ్యంగా ఈ షోకి బ్రేక్ ఇచ్చి ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ అందరిని ఆకట్టుకుంటోంది . అయితే సినిమాలు చేస్తోంది కానీ బుల్లితెరపై తన ఇష్టాన్ని చంపుకోలేదు. అలా ఈ మధ్య ఒక షోలో జడ్జిగా వ్యవహరించిన విషయం తెలిసిందే. కానీ జబర్దస్త్ షోలో మళ్లీ కనిపించలేదు.. ఇప్పుడు మళ్లీ ఇన్నేళ్ల తర్వాత జబర్దస్త్ షోలో కనిపించడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు. ఇకపోతే అనసూయ ఇప్పుడు జబర్దస్త్ షోలో పాల్గొనడమే కాకుండా.. తోటి యాంకర్ రష్మితో తనకున్న విభేదాలపై తొలిసారి స్పందించింది. స్టేజ్ పైకి రాగానే అనసూయ మాట్లాడుతూ.. జీవితం బోలెడన్ని అవకాశాలు ఇవ్వదు అంటారు.. అయితే నేను మాత్రం తప్పకుండా ఇస్తుంది అంటాను. నేను కొన్ని ప్యాచెస్ చేయడానికి బ్యాలెన్స్ ఉన్నాయి. అంటూ స్టేజ్ మీదకు వచ్చి రష్మిని హగ్ చేసుకుంది. దీంతో వెంటనే రష్మీ కన్నీళ్లు పెట్టుకుంది. ఆ తర్వాత అనసూయ మాట్లాడుతూ..ఎవరికీ తెలియని కొన్ని విషయాలు ఇప్పుడు ఈ ప్యాచ్‌అప్ వల్ల తెలిసిపోయేలా ఉన్నాయి.. అయ్యో వీళ్ళిద్దరూ మాట్లాడుకోవట్లేదా అని అనసూయ చెబుతుండగానే.. మధ్యలో రష్మీ కలుగజేసుకొని ఇదేదో వాట్సప్ లేదా ఫోన్ చేసి మాట్లాడుంటే అయిపోయేది కదా అని అనింది..అలా అయితే చాలా ఈగోలు అడ్డొస్తాయి.. ఇలా అయితే బెటర్ అంటూ అనసూయ స్టేజ్ పైనే నవ్వేసింది.. మొత్తానికి అయితే ఇందుకు సంబంధించిన ప్రోమో ఇప్పుడు ప్రేక్షకులను ఆకట్టుకొంటుంది. ఈ ప్రోమోతో వీరిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయంటూ వచ్చిన వార్తలకు... ఫులిస్టాప్ పడిందని చెప్పవచ్చు. రష్మీ విషయానికి వస్తే.. ఇప్పటికీ జబర్దస్త్ తో పాటు శ్రీదేవి డ్రామా కంపెనీ వంటి షో లలో యాంకర్ గా చేస్తోంది. ఈమె కూడా మొదట్లో హీరోయిన్ గా ప్రయత్నం చేసినా.. అవకాశాలు తలుపుతట్టక పోయేసరికి జబర్దస్త్ లోకి అడుగు పెట్టింది. ఇక్కడే పలు షోలు చేస్తూ ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తోంది.

# నడుము అందంతో మత్తెక్కిస్తున్న తివారీ



ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా రాణించాలంటే మొదట సోషల్ మీడియాలో పాపులారిటీ దక్కించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. హీరోయిన్‌గా చిన్న సినిమాలో నటించాలి అంటే ఇన్‌స్టాలో మినిమం మిలియన్ ఫాలోవర్స్ ఉండాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియా ద్వారా పాపులారిటీ సొంతం చేసుకున్న వారికి ఆటోమేటిక్‌గా ఆఫర్లు వస్తూ ఉంటాయి. అంతే కాకుండా సోషల్ మీడియాలో వారిని అనుసరించే ఫాలోవర్స్ సంఖ్య ఆధారంగా సినిమాల్లో నటించినందుకు గాను పారితోషికం ఇవ్వడం జరుగుతుంది. అందుకే హీరోయిన్‌గా నటించాలని ఆసక్తి ఉన్న వారు మొదటి నుంచే సోషల్ మీడియాలో తమ అందమైన ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. ప్రస్తుతం బాలీవుడ్ అప్‌కమింగ్ హీరోయిన్ పాలక్ తివారీ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి కొన్నాళ్లే అయినా అప్పుడే ఈమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా అయిదు మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్నారు. చాలా తక్కువ సమయంలోనే ఈ అమ్మడు ఈ స్థాయి ఫాలోవర్స్‌ను దక్కించుకుంది. అందుకు కారణం ఈమె షేర్ చేసే అందమైన ఫోటోలు అనడంలో సందేహం లేదు. హీరోయిన్‌గా ఇండస్ట్రీలో ఆఫర్లు దక్కించుకుంటూ మెల్ల మెల్లగా కెరీర్‌ను బిల్డ్ చేసుకుంటున్న పాలక్ తివారీ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న అందాల ఆరబోత ఫోటో షూట్స్ కారణంగా ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం.నడుము, నాభి అందాలతో మతి పోగొడుతోంది పాలక్ తివారీ తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ నా సొంతం అంటూ ఈ ఫోటోలతో నిరూపించుకుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. వైట్ డ్రెస్ లో క్లీన్ బ్యూటీ అన్నట్లుగా స్కిన్ షో చేసింది. నడుము, నాభి అందం చూపిస్తూ మతెక్కిస్తున్న ఈ అమ్మడి అందానికి ఫిదా అవుతున్న వారు చాలా మంది ఉన్నారు. సోషల్ మీడియాలో ఇంతగా అందాల ఆరబోత చేస్తున్న పాలక్ తివారీకి పాపం దక్కాల్సిన స్థాయిలో ఆఫర్లు దక్కడం లేదు అనేది కొందరి అభిప్రాయం. సోషల్ మీడియాలో ఇదే రేంజ్ లో అందాల ఆరబోత చేస్తే తప్పకుండా ముందు ముందు అయినా బాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా ఆఫర్లు సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి.